ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 07.04.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ (LPG) పీఎన్‌జీ (PNG) సరఫరా సాధారణంగానే ఉందని ప్రభుత్వం స్పష్టం చేసింది.
2. అస్సాం, కేరళలో శాసనసభ ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రం 5 గంటలతో ముగియడంతో రాష్ట్రవ్యాప్తంగా నిశ్శబ్ద కాలం అమలులోకి వచ్చింది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి లో ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది.
3. రాబోయే మూడు రోజుల్లో దేశంలో అనేక ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియచేసింది.
4. ఐపీఎల్ క్రికెట్‌లో గువాహటిలో రాజస్థాన్ రాయల్స్ జట్టు ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది.

**GOVT – LPG:**

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ (LPG) పీఎన్‌జీ (PNG) సరఫరా సాధారణంగానే ఉందని ప్రభుత్వం స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలపై ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల విలేకరుల సమావేశంలో పెట్రోలియం ఖనిజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ... ఎక్కడా ఎల్‌పీజీ పంపిణీ కేంద్రాల్లో నిల్వలు ఖాళీ అయినట్లు నివేదికలు అందలేదని, అన్ని పెట్రోల్ బంకులు సాధారణంగానే నడుస్తున్నాయని, తగినంత పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఎల్‌పీజీ సిలిండర్ల డెలివరీ సజావుగా సాగుతోందని, ఆన్‌లైన్ ఎల్‌పీజీ బుకింగ్‌లు దాదాపు 96 శాతానికి పెరిగాయని ఆమె వెల్లడించారు. సంక్షోభానికి ముందు ఉన్న స్థాయిలతో

పోలిస్తే మొత్తం కమర్షియల్ ఎల్‌పీజీ కేటాయింపులను సుమారు 70 శాతానికి పెంచినట్లు ఆమె తెలిపారు. 5 కిలోల సిలిండర్ల విక్రయాలను ప్రోత్సహించడానికి వాటి అమ్మకాలను రెట్టింపు చేయాలని ప్రభుత్వం కొత్త ఉత్తర్వులను జారీ చేసిందని, ఫిబ్రవరిలో రోజుకు సగటున 77 వేలుగా ఉన్న ఈ సిలిండర్ల విక్రయాలు ప్రస్తుతం లక్షకు చేరాయని వివరించారు. మార్చి 23 నుండి ఇప్పటివరకు సుమారు 7 లక్షల 80 వేల 5 కిలోల ఫ్రీ ట్రేడ్ ఎల్‌పీజీ సిలిండర్లు అమ్ముడైనట్లు ఆమె పేర్కొన్నారు.

**బైట్ ... సుజాత శర్మ**

అదేవిధంగా, నౌకాయాన జలమార్గాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ముఖేష్ మంగళ్ మాట్లాడుతూ, పశ్చిమాసియా ప్రాంతంలోని భారతీయ నావికులందరూ సురక్షితంగా ఉన్నారని, గత 24 గంటల్లో భారత జెండా కలిగిన నౌకలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు. ప్రస్తుతం పశ్చిమ పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 433 మంది భారతీయ నావికులతో కూడిన 16 భారతీయ నౌకలు ఉన్నాయని ఆయన చెప్పారు. షిప్పింగ్ డైరెక్టరేట్ జనరల్, నౌకల యజమానులు, ఆర్‌పీఎస్‌ఎల్ (RPSL) ఏజెన్సీలు భారత రాయబార కార్యాలయాలతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని ముఖేష్ మంగళ్ వివరించారు.

**బైట్ ... ముఖేష్ మంగళ్**

**NSD**

## ASSAM-SILENCE PERIOD:

అస్సాంలో శాసనసభ ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రం 5 గంటలతో ముగిసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా నిశ్శబ్ద కాలం అమలులోకి వచ్చింది. పోలింగ్ ముగియడానికి 48 గంటల ముందు ఈ ఆంక్షలను విధిస్తారు. ఈ కాలంలో బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులతో పాటు ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా ద్వారా నిర్వహించే ప్రచార కార్యక్రమాలపై నిషేధం ఉంటుంది. నోటిఫైడ్ కాలంలో ఒపీనియన్ పోల్స్, ఎగ్జిట్ పోల్స్ లేదా అటువంటి సర్వే ఫలితాలను ప్రసారం చేయడంపై కూడా భారత ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. రాష్ట్రంలోని మొత్తం 126 అసెంబ్లీ

నియోజకవర్గాలకు ఏప్రిల్ 9న ఒకే దశలో పోలింగ్ జరగనుంది. మొత్తం 722 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, అందులో 663 మంది పురుషులు, 59 మంది మహిళలు ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు భద్రతా పరిపాలనాపరమైన చర్యలను కట్టుదిట్టం చేశారు.

**NSD**

**KERALA-CAMPAINGNING:**
కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కూడా ఈ సాయంత్రంతో ముగిసింది. కేరళలోని మొత్తం 140 అసెంబ్లీ నియోజకవర్గాల్లో చిన్న పాటి ర్యాలీలు ప్రకటనలతో సందడి నెలకొంది. అదే సమయంలో, రాష్ట్ర వ్యాప్తంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర పోలీసులతో పాటు అదనంగా మొత్తం 160 కేంద్ర పోలీసు బృందాలను మోహరించారు. బీజేపీ నేత, కేంద్ర సహాయ మంత్రి సురేష్ గోపి పాలక్కాడ్‌లో జరుగుతున్న కార్యక్రమాలకు హాజరు కాగా, బీజేపీ నేత కె. అన్నామలై మంజేరశ్వరంలో పర్యటించారు. సీపీఎం నేత, ముఖ్యమంత్రి పినరయి విజయన్ తన నియోజకవర్గమైన ధర్మడంలో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తిరువనంతపురం అలప్పుజ జిల్లాల్లో రోడ్‌షోలలో పాల్గొన్నారు.

**NSD**

**WB-CAMPAIGN:**
పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పాలన త్వరలోనే ముగిసిపోతుందని బీజేపీ సీనియర్ నేత, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర 24 పరగణాల జిల్లా బారక్‌పూర్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... గత 15 ఏళ్ల టీఎంసీ పాలనలో అవినీతి, దుష్పరిపాలన రాజ్యమేలాయని విమర్శించారు. తృణమూల్ కాంగ్రెస్ పశ్చిమ బెంగాల్‌లో చొరబాట్లను ప్రోత్సహిస్తోందని ఆయన ఆరోపించారు. మరోవైపు, ఆవాస్ యోజన కింద పశ్చిమ బెంగాల్‌కు నిధుల నిలిపివేతపై తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ భారతీయ జనతా పార్టీపై విమర్శలు గుప్పించారు.

NSD

**TN-ELECTIONEERING:**

తమిళనాడులో మొత్తం 7 వేల 600 నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ఈరోజు కొనసాగుతోంది. వివరాల వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత నామినేషన్లను క్లియర్ చేసి, వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేస్తున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 9వ తేదీ చివరి రోజు. ఈనెల 10వ తేదీన ఓటర్ల స్లిప్పులను పంపిణీ చేయనున్నారు. సింగిల్ ఫేజ్ ఎన్నికల ప్రచారం ముగియడానికి మరో 14 రోజులు మాత్రమే సమయం ఉండటంతో, రాష్ట్ర వ్యాప్తంగా స్టార్ క్యాంపెయినర్లు ప్రచారంలో మునిగిపోయారు.

NSD

**JAISHANKAR- ST KITTS FOREIGN MINISTER:**

విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ విదేశాంగ మంత్రి డాక్టర్ డెంజిల్ ఎల్. డగ్లస్‌తో సమావేశమయ్యారు. అభివృద్ధి ప్రాజెక్టులు, ఆరోగ్య రంగంలో సహకారం, డిజిటల్ సామర్థ్యాలు విపత్తు నిర్వహణపై ఇరువురు నేతలు చర్చలు జరిపినట్లు డాక్టర్ జైశంకర్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. ప్రాంతీయ ప్రపంచవ్యాప్త అంశాలపై జరిగిన అభిప్రాయాల మార్పిడిని కూడా డాక్టర్ జైశంకర్ ఈ సందర్భంగా అభినందించారు.

NSD

**FISHERMEN RELEASED:**

శ్రీలంక జైళ్ల నుంచి విడుదలైన 30 మంది భారతీయ మత్స్యకారులు ఈరోజు విమానంలో చెన్నై చేరుకున్నారు. రామేశ్వరం కారైకాల్‌కు చెందిన ఈ మత్స్యకారులు పాంబన్ సమీపంలో చేపల వేటకు వెళ్లగా, అంతర్జాతీయ జలాల్లోకి చొరబడ్డారనే ఆరోపణతో శ్రీలంక నౌకాదళం వారిని అరెస్టు చేసింది. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరిచి, శ్రీలంక జైలుకు తరలించారు. దౌత్య మార్గాల ద్వారా జరిపిన సంప్రదింపుల ఫలితంగా, వారిని భారత అధికారులకు అప్పగించి, తిరిగి భారతదేశానికి పంపించారు.

NSD

**MoFPI-PLI SCHEME:**

ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ కోసం ప్రవేశపెట్టిన ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ (PLISFPI) ప్రోత్సాహకరమైన ఫలితాలను కనబరిచింది. సుమారు ఏడు వేల కోట్ల రూపాయల పెట్టుబడి హామీకి గానూ ఇప్పటివరకు తొమ్మిది వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడి వచ్చినట్లు ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ (MoFPI) తెలిపింది. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి డి. ప్రవీణ్ మాట్లాడుతూ, ఈ పథకం పి.ఎల్.ఐ (PLI) మద్దతు ఉన్న ఉత్పత్తుల అమ్మకాలు ఎగుమతుల వృద్ధికి దోహదపడిందని చెప్పారు.

**NSD**

**REV. DAY IMD WEATHER:**

రాబోయే మూడు రోజుల పాటు ఈశాన్య భారతదేశం, హిమాచల్ ప్రదేశ్ పంజాబ్‌ను ఆనుకుని ఉన్న జమ్మూ కాశ్మీర్ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అలాగే ఉత్తరాఖండ్ దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ హిమాలయ ప్రాంత మైదానాలు, మధ్య భారతదేశం, ఒడిశా తీర ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజుల పాటు అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. దీనితో పాటు ఢిల్లీ, చండీగఢ్, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, బీహార్ జార్ఖండ్ రాష్ట్రాల్లో రెండు రోజుల పాటు ఉరుములతో కూడిన వడగళ్ల వాన పడే అవకాశం ఉందని అంచనా వేసింది.

**NSD**

**TURKIYE- ISRAEL ATTACK:**

తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో ఉన్న ఇజ్రాయెల్ కాన్సులేట్ భవనం వెలుపల ఈరోజు పోలీసులకు దుండగులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో కనీసం ఇద్దరు దుండగులు మరణించగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మీడియా నివేదికల ప్రకారం, ఇస్తాంబుల్ ఆర్థిక జిల్లాలోని ఇజ్రాయెల్ కాన్సులేట్ ఉన్న టవర్ వెలుపల జరిగిన ఈ ఘటనలో ఇద్దరు పోలీసు అధికారులు కూడా గాయపడ్డారు. కాగా, 2023లో హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి, ఇజ్రాయెల్ కాన్సులేట్ సమీప ప్రాంతంలో భారీగా సాయుధ పోలీసు బలగాలను మోహరించి భద్రతను పర్యవేక్షిస్తున్నారు.

NSD

**EVE IPL:**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు సాయంత్రం గువాహటిలోని బర్సపరా క్రికెట్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. కాగా, నిన్న రాత్రి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ పంజాబ్ కింగ్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది.

NSD

**SANJIO** **EP-I** **07.04.2026**

**GOVT - LPG**

Government has said that the supply of petrol, diesel, LPG and PNG remains normal across the country. Addressing the Inter-Ministerial Briefing on recent developments in West Asia in New Delhi today, Joint Secretary for the Ministry of Petroleum and Natural Gas, Sujata Sharma said that no dry-outs have been reported at any LPG distributorships. She highlighted that all petrol pumps are operating normally with adequate availability of petrol and diesel, and no shortages have been reported. Ms Sharma said that the delivery of LPG cylinders is also continuing smoothly and online LPG bookings have increased to about 96 per cent. She said, total commercial LPG allocation has been increased to about 70 per cent of pre-crisis levels. She highlighted that to boost the sale of five kg cylinders, the government has issued a new order to double their sales. In February, the average daily sale of five kg cylinders stood at around 77 thousand cylinders, which has increased to around one lakh cylinders in a day now. She added that **s**ince 23 March, about seven lakh 80 thousand 5-kg Free Trade LPG cylinders have been sold.

**(Byte - Sujata Sharma)**

Additional Secretary, Ministry of Ports, Shipping and Waterways, Mukesh Mangal said that all Indian seafarers in the West Asia region are safe and no incident involving Indian-flagged vessels has been reported in the past 24 hours. He said, at present, 16 Indian-flagged vessels with 433 Indian seafarers remain in the western Persian Gulf region. Mr Mangal said, the Directorate General of Shipping continues close monitoring in coordination with ship owners, RPSL agencies and Indian Missions.

(**Byte - Mukesh Mangal)**

**<><>AKSHIT/PHONE/DIPENDRA/1546**

**SANJIO :: GOPAL EP-I 07.04.2026**

**ASSAM-SILENCE PERIOD**

In Assam, the Silence Period for the Legislative Assembly elections came into effect from 5 PM today, marking the end of campaigning across the state. The restriction is imposed 48 hours prior to the close of polling.

During this period, all forms of electioneering, including public meetings, rallies, processions, and canvassing through electronic and social media, are strictly prohibited. The Election Commission of India has also restricted the telecast or broadcast of any opinion polls, exit polls, or similar survey results during the notified period. Polling for all 126 Assembly constituencies will be held on April 9 in a single phase. A total of 722 candidates are in the fray, including 663 men and 59 women. Authorities have tightened security and administrative measures to ensure free, fair, and peaceful polling across the state.

**<><><>RAKESH DOLEY/GUWAHATI/MAIL/1705 HRS**

**BHUPENDRA : SAPNA DP-I 07.04.2026**

**KERALA-CAMPAINGNING**

Campaigning for the Assembly elections in Keralam will culminate this evening. More from our Thiruvananthapuram Correspondent Smithy M Palluruthy:-

**V/C-SMITHY**

***All the 140 Assembly constituencies in Keralam are busy with small rallies and announcements as public campaigning comes to an end at 6 pm. At the same time, tight security arrangements have been made across the state. A total of 160 teams of Central Police have been deployed in addition to the state police. BJP leader and Union Minister of State Suresh Gopi is attending programmes in Palakkad, while BJP leader K. Annamalai is in Manjeswaram. CPM leader and Chief Minister Pinarayi Vijayan is attending programmes in his constituency, Dharmadam. CPM General Secretary M. A. Baby is campaigning in Kollam. Congress leader Priyanka Gandhi is attending programmes in Wayanad,***

***while Telangana Chief Minister A. Revanth Reddy is taking part in roadshows in Thiruvananthapuram and Alappuzha districts. Smithy M Palluruthy, Akashvani News, Thiruvananthapuram.***

**<><>SMITHYM PALLURUTHY/T'PURAM'/MAIL/1330 HRS**
**BHUPENDRA : SAPNA DP-I 07.04.2026**

**WB-CAMPAIGN**

Senior BJP leader and Defence Minister Rajnath Singh today said the rule of Trinamool Congress in West Bengal will end very soon. During a public meeting at Barrackpore in North 24 Parganas district of West Bengal, Mr. Singh said the 15 years of TMC rule has witnessed misgovernance and corruption. He allged that Trinamool Congress supported infiltration in West Bengal.

He assured the people of West Bengal of employment, industrialization, pay commission for the state government employees, if BJP voted to power. Following his public meeting Rajnath Singh joined a road show towards the office of the Subdivision accompanying BJP candidates for submitting nominations for the second phase of Assembly election in West Bengal.

On the other hand, Trinamool Congress chief and West Bengal Chief Minister Mamata Banerjee today criticised the Bharatiya Janata Party over the suspension of fund to West Bengal under Awas Yojana. Mamata Banerjee today joined a rally Chakdaha in Nadia district in support of party candidates for the upcoming Assembly election. She highlighted the state government's schemes saying that Trinamool Congress is committed to the welfare of people. Mamata Banerjee today attended several public meetings in districts in West Bengal.

**<><>KALYAN LAHA/KOLKATA/MAIL/1357 HRS**
**BHUPENDRA : SAPNA DP-I 07.04.2026**
**TN-ELECTIONEERING**

In Tamil Nadu, a total of 7 thousand 600 nominations are under scrutiny today. Nominations are being cleared after verification of the details and are being updated on the website. The last date for withdrawal of nominations is 9th April of this month. Voters' slips will be distributed on the 10th of this month. A report from our Correspondent :

**V/C-JOY**

***With just 14 more days to go for the campaigning to end for the single-phase elections, star campaigners are on the electioneering trail across the State. Chief Ministers, Union Ministers, and Members of Parliament are all crisscrossing the State for electioneering. Colourful roadshows with display of flags and beating of drums and folk dances never fail to reverberate the air of celebration for the festival of democracy. Thousands of onlookers and party workers throng the roads to get a glimpse of their leaders. The social media reels also continue with sarcasm and assurances to appeal to the young and first-time voters. Joy/Chennai.***

**<><>JOY/CHENNAI/MAIL/1340 HRS**

**GAURAV EP-I 07.04.2026**

**JAISHANKAR- ST KITTS FOREIGN MINISTER**

External Affair Minister Dr S Jaishankar today met with Minister of Foreign Affairs of St. Kitts and Nevis, Dr. Denzil L. Douglas. In a social media post, Dr Jaishankar said that both leaders held discussions on development projects, health cooperation, digital capacities, and disaster response. Dr Jaishankar also appreciated the exchange of views on regional and global issue.

**<><><>VISHNU/1630 HRS**

**SANJIO :: GOPAL EP-I 07.04.2026**

**FISHERMEN RELEASED**

Thirty Indian fishermen who were released from Sri Lankan prisons reached Chennai by flight today. The fishermen from Rameswaram and Karaikal had gone fishing and were fishing near Pamban. The Sri Lankan Navy arrested them for trespassing into international waters. They were later produced before the Court and were lodged in the Sri Lankan prison. After the intervention of diplomatic channels, they were released to the Indian authorities and sent back to India

**<><><>JOY/CHENNAI/MAIL/1639 HRS**

**SANJIO EP-I 07.04.2026**

**MoFPI-PLI SCHEME**

The Production Linked Incentive Scheme for the Food Processing Industry (PLISFPI) has shown encouraging results, with cumulative investment exceeding nine thousand crore rupees against a committed investment of around seven thousand crore rupees. The Ministry of Food Processing Industries (MoFPI) said that this investment indicates that companies have surpassed their initial investment commitments. Addressing a press conference in New Delhi today, the Joint Secretary of MoFPI, D Praveen said that the scheme has also contributed to the growth in sales and exports of Production Linked Incentive (PLI)-supported products. He mentioned that the sales of PLI products have increased by 10.58 percent and export sales of PLI products have increased by 7.41 percent.

Mr Praveen informed that around 34 lakh metric tonnes per annum of processing and preservation capacity has been added under the scheme. He said the scheme has also generated employment of more than 3 lakh persons, including both direct and indirect employment. The joint secretary added that the sale of Millet-Based Products has also been increased from around 345 crore rupees in 2022-23 to around one thousand eight hundred forty five crores rupees in 2024-25 .

Implemented in 2021-22, PLI scheme for Food Processing Industry has supported branding and marketing of Indian food products enabling Indian brands to expand their presence in international markets. It has also helped in development of the food processing sector by promoting investment, increasing production capacity, boosting exports, supporting Indian brands, generating employment, and strengthening the overall food processing ecosystem in the country.

**<><>DIPENDRA/SAUMYA/1621 HRS**

**BS DP-I 07.04.2026**

**REV. DAY IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast widespread rainfall activity over Northeast India, Himachal Pradesh, and Jammu and Kashmir adjoining Punjab for the next three days. IMD also noted isolated rainfall activity over Uttarakhand and adjoining plains of Western Himalayan region, Central India, Odisha and Coastal Andhra Pradesh for three days. It further predicted thunderstorm accompanied with hailstorm very likely over

Delhi, Chandigarh, Haryana, Punjab, Uttar Pradesh, Uttarakhand, Himachal Pradesh, Bihar and Jharkhand for two days. **Meanwhile, Delhi NCR experienced light rainfall today. The weather agency added** that hot and humid weather is expected at Tamil Nadu Puducherry and Karaikal today.

**<><><> VISHNU/1350 HRS**

**SANJIO EP-II 07-04-2026**

**TURKIYE- ISRAEL ATTACK**

In Turkiye, at least two attackers were killed and one was seriously injured in an extended gun battle between police and attackers directly outside the building housing the Israeli consulate in Istanbul today. According to media reports, two police officers had also been injured in the incident, which occurred immediately outside a tower where the Israeli consulate is located in Istanbul's financial district. Meanwhile, since the Hamas-Israel war began in 2023, a heavily armed police presence has been maintained in the area near the Israeli consulate.

**<><><>GAURAV/NET/1622 HRS**

**SANJIO EP-II**

**07.04.2026**

**EVE IPL**

In IPL Cricket, Rajasthan Royals will take on Mumbai Indians at the Barsapara Cricket Stadium in Guwahati this evening. The match will begin at 7:30 PM. The match between Kolkata Knight Riders and Punjab Kings was abandoned due to rain at the Eden Gardens in Kolkata last night. <><><>**PARAS/NET/CB/1613 HRS**